
# సాక్షం

తెలుగు దిన పత్రిక

ఉమ్మడీ మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ - సోమవారం 13-7-2026 -జూలై -పేజీ 2

పేజీలు: 8+8 | వెల : రూ. 5.00 | సంపుటి : 10 సంచిక : 212

ఉత్తరాయణం, శిశిర రుతువు, మాఘమాసం, శుక్ల పక్ష తిథి, రా 8.24, భరణి రా 11.11, వ్యర్థం ఉ.7.24 నుంచి 9.09 వరకు, రాహుకాలం- సా. 4:30-నుంచి 6.00

మహబూబ్ నగర్

సంపుటి : 2 | హైదరాబాద్ | ఎడిటర్: బిక్షం రెడ్డి | పేజీలు : 2 | వెల రూ. 5


## మంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

గద్వాల జూలై 12(సాక్ష్యం ప్రతినిధి):ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ,తేదీ (సోమవారం) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, అలాగే ఓటరు జాబితా సమగ్ర సవరణ



2

## రూ.1,775 కోట్ల రహదారి పనులకు రేపు శంకుస్థాపన..

### - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి పర్యటన

మహబూబ్నగర్, 12 జూలై (సాక్ష్యం బ్యూరో): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రూ.1,775.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు సోమవారం రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు చేయనున్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) ఫేజ్-1 కింద నాలుగు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులకు మంత్రులు భూమిపూజలు నిర్వహించనున్నారు.

**పర్యటన వివరాలు:**

ఉదయం 9 గంటలకు నారాయణపేట జిల్లా మక్తల్లో రూ.573 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మహబూబ్నగర్-1 ప్యాకేజీ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గద్వాల-రాయచూర్ రహదారిపై రూ.339.39 కోట్లతో చేపట్టనున్న మహబూబ్నగర్-2 ప్యాకేజీ పనులకు భూమిపూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం వనపర్తి పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో రూ.359.09 కోట్లతో చేపట్టనున్న వనపర్తి-2 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరు గ్రామం వద్ద కొల్లాపూర్ -మొలచింతలపల్లి

2వ పేజీలో

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్ పట్టివేత, కేసు నమోదు



2

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు..

### - గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి

- దేవరకద్రలో బీఆర్ఎస్లో భారీ చేరికలు
- కాంగ్రెస్ నేతలకు గులాబీ కండువా
- ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరికలు
- పోలీసుల బెదిరింపులపై ఆల ఆరోపణ
- ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఉండాలన్న ఆల
- కాంగ్రెస్ పాలనపై ఆల విమర్శలు
- రైతుబంధు, గ్యారెంటీలపై ప్రశ్నలు
- పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలి: ఆల
- మైనారిటీ నేతల చేరికతో బీఆర్ఎస్కు ఊపు
- తెలంగాణ అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం



దేవరకద్ర, 12 జూలై (సాక్ష్యం ): వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్ఫరాజ్, అన్వర్ ఉల్లా, వాజిద్, షకీల్, ముషరఫ్తో పాటు పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు, కనిమెట్ట గ్రామ మాజీ సర్పంచ్ నర్కుల బాలయ్య, గాధం కేశవులు తదితరులు బీఆర్ఎస్లో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, ఆల ప్రీతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో చేరాలనుకునే వారిని పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన పార్టీలో చేరే స్వేచ్ఛ ఉండాలని,

2వ పేజీలో


## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



2

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఫేక్ ప్రచారం.. పోలీసులకు బీఆర్ఎస్ పట్టణ నాయకుల ఫిర్యాదు




మహబూబ్నగర్, 12 జూలై (సాక్ష్యం బ్యూరో): మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్ నియోజకవర్గాన్ని వీడి శేర్లింగంపల్లి లేదా రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు వెళ్తున్నారంటూ 'యు టివి' యూట్యూబ్లో ప్రసారమైన కథనం పూర్తిగా అవాస్తవమని, ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసిన ఫేక్ న్యూస్ అని బీఆర్ఎస్ మహబూబ్నగర్ పట్టణ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం మొదటి పట్టణ సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చివరి రక్తబొట్టు వరకు మహబూబ్నగర్ నియోజకవర్గం నుంచే ప్రజలకు సేవ చేస్తారని స్పష్టం చేశారు. ఆయన 24 గంటలు ప్రజలకు

2వ పేజీలో

## స్టేట్ టాపర్గా నిలిచిన సాయి ప్రియకు విజయ టైప్ ఇన్స్టిట్యూట్లో ఘన సన్మానం



జడ్చర్ల, 12 జూలై (సాక్ష్యం ): జడ్చర్ల పట్టణంలోని విజయ టైప్ ఇన్స్టిట్యూట్కు చెందిన విద్యార్థిని కుమారి సాయి ప్రియ రాష్ట్ర స్థాయి టైప్రైటింగ్ పరీక్షల్లో స్టేట్ టాపర్గా నిలిచి సంస్థకు, జడ్చర్లకు గుర్తింపు తీసుకురావడంతో ఆమెను ఇన్స్టిట్యూట్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్స్ భూమిక, గోపీ ఆధ్వర్యంలో సాయి ప్రియకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమె విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ, సాయి ప్రియ సాధించిన విజయం ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనమని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. తమ ఇన్స్టిట్యూట్ నుంచి స్టేట్ టాపర్ రావడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, సాయి ప్రియ కుటుంబ సభ్యులు పాల్గొని ఆమెను అభినందించారు.

## ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కల్వకుర్తి జులై 12 ( సాక్ష్యం) ప్రజా సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండల పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలన ఉందా ..?ప్రజల కష్టాలు కనిపించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు ఏమయ్యాయి, గ్రామాలలో తాగునీటికి కష్టాలు ఏర్పడ్డాయని, ప్రజలు ఓట్లతో అధికారమిస్తే నాయకులు విర్రవీగుతున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేవి ఇప్పుడు కుళాయిలు మోవడం లేదు, మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

అదేవిధంగా యూరియా పంపిణీలో యాప్ సాంకేతిక పేరుతో రైతులను గంటల తరబడి క్యూ లల్లో నిలబడుతున్నారని మండిపడ్డారు.



సాంకేతికత పేరుతో రైతులకు కొత్త కష్టాలు తెచ్చి పెట్టారని అంత సమయంలో యూరియా దొరకడం లేదు ఆన్లైన్ యాప్ అంటూ రైతులను తిప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో పుట్టారామిరెడ్డి మాజీ ఎంపీటీసీ హనుమంత్ మాజీ సర్పంచ్ల శేఖర్ సజ్యా నాయక్, కుడుముల శ్రీనివాస్ రెడ్డి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం



మహబూబ్నగర్, 12 జూలై (సాక్ష్యం బ్యూరో): మహబూబ్నగర్ నగరంలోని శేషాద్రి నగర్లో ఆదివారం నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం సందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఆర్టీసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, కార్యదర్శి టీఎస్ఎస్ రెడ్డి, వెంకటయ్య, విజయ్ బాబు, ఏ.ఎన్. రెడ్డి, సుల్తాన్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష



2

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఫేక్ ప్రచారం.. పోలీసులకు బీఆర్ఎస్ పట్టణ నాయకుల ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. బీసీలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నందుకే కొందరు కుట్రపూరితంగా ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం శ్రీనివాస్ గౌడ్ ప్రతిష్ఠను, విశ్వసనీయతను దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ కథనాన్ని ప్రసారం చేశారని ఆరోపించారు. కనీస జర్నలిస్టు విలువలు పాటించకుండా, శ్రీనివాస్ గౌడ్ వివరణ తీసుకోకుండానే తప్పుడు వార్తను ప్రసారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. సంబంధిత ఫేక్ కథనాన్ని, దానికి సంబంధించిన డిజిటల్ లింకులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలియక కొందరు తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఆ వీడియోను షేర్ చేసి ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్ నవకాంత్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గణేష్, సుధాకర్, అప్సర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష

మహబూబ్నగర్, 12 జూలై (సాక్ష్యం బ్యూరో): మహబూబ్నగర్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ)లో ఆరో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్లో ప్రవేశం కల్పించేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఐ. విజయకుమారి తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. మహబూబ్నగర్ అర్బన్ కేజీబీవీ కేంద్రంలో 103 మందికి గాను 67 మంది, మహబూబ్నగర్ రూరల్ కేజీబీవీ కేంద్రంలో 119 మందికి గాను 71 మంది, భూత్పూర్ కేజీబీవీ కేంద్రంలో 97 మందికి గాను 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 319 మంది అభ్యర్థులకు గాను 214 మంది పరీక్ష రాశారు.పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, అబ్జర్వర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పనిచేసి పరీక్షను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. పరీక్ష రాసే విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఏఎన్ఎంలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను జీఈసీఓ అసరా ఖాద్రీ, మహబూబ్నగర్ అర్బన్ మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, మహబూబ్నగర్ రూరల్ మండల విద్యాధికారి కృష్ణయ్య, భూత్పూర్ మండల విద్యాధికారి ఉషారాణి పరిశీలించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్లు రామచందర్, వెంకట్రాములు, యాదయ్య, డిపార్ట్మెంట్ అధికారులు శ్రీనివాసులు, వెంకట్రెడ్డి, శ్రీకాంత్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు శంకరమ్మ, ✓

సువర్ణ, ప్రశాంతి తదితరులు పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు.పరీక్ష అనంతరం ప్రశ్నపత్రాలు, సంబంధిత రికార్డులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని కస్టోడియన్ విభాగంలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం జూలై 14న మహబూబ్నగర్ మోడల్ బేసిక్ హైస్కూల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఐ. విజయకుమారి వెల్లడించారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

మహబూబ్నగర్, 12 జూలై (సాక్ష్యం బ్యూరో): ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఆదివారం మిడ్జిల్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు.

ఈ సందర్భంగా వేముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 258, వెలుగోముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 239, బైరాన్పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 231లను సందర్శించి డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. పరిశీలనలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడాన్ని గమనించిన అదనపు కలెక్టర్, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ/తహసీల్దార్, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బీఎల్ఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలోపాల్గొన్న ఎమ్మెల్యే భార్య కవిత




అడ్డాకుల. జులై 12(సాక్ష్యం) అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం రోజు వివాహ వేడుకలలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులైనా మధుసూదన్ రెడ్డి గారి భార్య కవిత చిన్న నరసన్న గారి కుమారుడు శేఖర్ సుజాతల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఎమ్మెల్యే గారి భార్య కవిత కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు తోట శ్రీహరి గంగుల శ్రీనివాసరెడ్డి మేఘనాథ్ విజయ మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ రఘు రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




ప్రముఖ గాయని ఎస్.జానకి మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. జానకి కుటుంబసభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 'ఓం శాంతి' అంటూ నివాళులర్పించారు.

ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ గాయని ఎస్.జానకి మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణం సంగీత, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు.'ఎస్.జానకమ్మ మరణం సంగీత ప్రపంచానికే కాకుండా.. భారతీయ సంస్కృతికీ తీరని లోటు. పలు భాషల్లో ఆమె ఆలపించిన పాటలు తరతరాల శ్రోతలను అలరించాయి. ప్రతి భావానికీ తన అసమాన గాత్రంతో ప్రాణం పోసిన మహా గాయని ఆమె. జానకమ్మ ఆలపించిన మధుర గీతాలు ఎప్పటికీ సంగీతాభిమానులను అలరిస్తూనే ఉంటాయి' అని పేర్కొన్నారు మోదీ. జానకి కుటుంబసభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 'ఓం శాంతి' అంటూ నివాళులర్పించారు.

వయోభారంతో అనారోగ్యానికి గురైన ఎస్.జానకి(88) శనివారం మైసూరులో తుదిశ్వాస విడిచారు. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన సంగీత ప్రస్థానంలో ఆమె సుమారు 48 వేలకుపైగా పాటలు ఆలపించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, ఒడియా, ఉర్దూ, పంజాబీ, బెంగాలీ సహా దాదాపు 20 భారతీయ భాషల్లో ఆమె గాత్రమాధుర్యాన్ని పంచారు. సినీ గీతాలతో

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్ పట్టివేత, కేసు నమోదు




కల్వకుర్తి జులై 12 ( సాక్ష్యం) దాసర్లపల్లి నుంచి కల్వకుర్తికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను కల్వకుర్తి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు తెల్లవారుజామున రామగిరి వద్ద పోలీసులు టిప్పర్ ను ఆపి తనిఖీ చేయగా దానికి ఎటువంటి అనుమతి పత్రాలు లేవని తేలింది, దీంతో పోలీసులు వెంటనే టిప్పర్ను స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ అక్రమ రవాణాకు సంబంధించి డ్రైవర్తోపాటు టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పు అని ఆయన హెచ్చరించారు.

### మంత్రి పర్యటన నేపథ్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

మొదటిపేజీ తరువాయి

(ఎస్ఐఆర్) ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి,సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సింగపాకుల ఉషఅశోక్ , రాచమల్ల అలివేలు కలిసి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచిస్తూ... గ్రామంలోని ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా ప్రజాప్రతినిధులు అదేవిధంగా అన్ని పార్టీల ఆజౌఅ లు సహకరించాలని తెలిపారు.

## రూ.1,775 కోట్ల రహదారి పనులకు రేపు శంకుస్థాపన..

మొదటిపేజీ తరువాయి

మార్గంలో రూ.504.03 కోట్లతో చేపట్టనున్న వనపర్తి-1 ప్యాకేజీ రహదారి పనులకు భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ నాలుగు ప్యాకేజీల ద్వారా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రధాన రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, ప్రాంతీయ అనుసంధానం బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు అందనున్నాయి.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లోకి భారీ చేరికలు..

మొదటిపేజీ తరువాయి

పోలీసుల జోక్యం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రెండున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధిని చెప్పాలని సవాల్ విసిరారు. తాము అధికారంలో ఉన్న సమయంలో దేవరకద్ర నియోజకవర్గంలో రెండు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించామని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుబంధు అమలులో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు.

# గానగాంధర్వి జానకి మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం

పాటు ఆల్బమ్లు, టెలివిజన్, రేడియో కార్యక్రమాల ద్వారా కూడా ఆమె విశేష గుర్తింపు పొందారు. అసమాన గాన ప్రతిభతో కోట్లాది సంగీత అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన జానకమ్మ స్వరం తరతరాలకు చిరస్మరణీయంగా నిలిచిపోనుంది. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మృ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మృ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు. ఎలాంటి సందర్భాన్నైనా తన గళంలో పలికించగలదు. జానకి తన 60 సంవత్సరాల పైన సినీ జీవితంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో దాదాపు 50,000 పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఈమె ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారం 4 సార్లు, వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు పొందారు. తెలుగు చలనచిత్ర సంగీత చరిత్రలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు ఎస్ జానకి. ముఖ్యంగా దక్షిణ భారత సినీ పరిశ్రమలో తన అద్భుతమైన స్వరంతో కొన్ని దశాబ్దాల పాటు శ్రోతలను ఓలలాడించిన మహోన్నత గాయని ఆమె. సినీ అభిమానులు, సంగీత ప్రియులు ఆమెను గౌరవంగా 'జానకమ్మ' అని పిలుచుకుంటారు. జానకమ్మ 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో ఉద్యోగ రీత్యా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచే సంగీతంపై ఉన్న ఆసక్తితో నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద సంగీతంలో ప్రాథమిక శిక్షణ పొందారు. మూడవ ఏట నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' ద్వారా ఆమె గాయనిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ చిత్రానికి టి.చలపతిరావు సంగీతం అందించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' సినిమాలోని నీ నవ్వే నీ జగాన అనే పాటతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు హిందీ, ఒడియా వంటి దాదాపు 17 భాషల్లో 50,000 పైగా పాటలు పాడి భారతీయ సంగీత రికార్డుల్లో నిలిచారు. చిన్న పిల్లల గొంతుతో పాడాలన్నా, పండితులను మెప్పించే శాస్త్రీయ సంగీతమైనా, పల్లె పదాల జానపదాలైనా జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య. 'స్వాతి ముత్యం' సినిమాలో చిన్నారి పొన్నారి కిట్టయ్య పాటలో ఆమె పలికించిన పసితనం ఎప్పటికీ మరువలేనిది. పాటలో భావాన్ని, ఎమోషన్ను పలకించడంలో ఆమె శైలి ప్రత్యేకం. గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి ఆమె పాడిన వేలాది యుగళ గీతాలు (డ్యూయెట్) టాలీవుడ్లో ఒక సువర్ణ అధ్యాయం. ఉత్తమ గాయనిగా 4 జాతీయ అవార్డులు అందుకున్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బోలెడన్ని నంది అవార్డులు ,ఇతర రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకున్నారు. మైసూరు విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ వచ్చింది. 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' అవార్డును, దక్షిణ భారత కళాకారులకు దక్కాల్సిన గుర్తింపు ఆలస్యంగా దక్కిందనే కారణంతో ఆమె నమ్రతతో తిరస్కరించడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనం అనే చెప్పాలి.తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన మధురమైన గాత్రంతో చిరస్మరణీ యమైన పాటలు ఆలపించి.. కోట్లాది మంది హృదయాలు గెలుచుకున్న లెజెండరీ సింగర్ ఎస్.జానకి. దశాబ్దాలుగా సినీరంగంలో వేలాది పాటలు పాడి మెప్పించారు. ఆమె పాడిన ఎన్నో పాటలు ఇప్పటికీ శ్రోత మనసులలో నిలిచిపోయాయి.

### ఒకే పాట.. నాలుగు గొంతులు.. గానకోకిల జానకమ్మ అద్భుతం.. ఈ పాట విన్నారా..?

జానకమ్మ.. ఈ పేరు చెప్పగానే మధురమైన గాత్రం.. అలాగే అల్లరి చేస్తూ పాటలు పాడే చిన్నపిల్ల వాయిస్ గుర్తొస్తుంది. తన గాత్రంతో వేలాది పాటలు పాడి సినీ సంగీత ప్రపంచంలో కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకున్నారు. భారతీయ సంగీత ప్రపంచంలో గానకోకిల జానకమ్మ స్థానం అద్వితీయం. కేవలం పాట పాడటమే కాదు, ఆ పాటలోని పాత్రలకు అనుగుణంగా తన స్వరాన్ని మార్చడం జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య.ఈ ప్రత్యేకమైన వీడియో ఎస్ జానకి చిన్న పాప ఒక పురుషుడు (జ్ఞజ్ఝా), ఒక సాధారణ స్త్రీ





(ఊ్ఛర్ఝ్ఛుజ్ఝా), ఒక వృద్ధురాలి గొంతులతో పాటను ఎంతో అందంగా అలరించారు. సాధారణంగా ఒకే పాటను వేర్వేరు గాయనీ గాయకులతో పాడించడం చూస్తుంటాం. కానీ, ఈ పాటలో మాత్రం ఆయా పాత్రల హావభావాలను, వయసు తారతమ్యాలను కేవలం తన స్వర వైవిధ్యంతోనే జానకమ్మ పలికించడం విశేషం. పాట ప్రారంభంలో ఒక పసిపాప అమాయకత్వంతో కూడిన గొంతుతో, ఆ తర్వాత ఒక పురుషుడి గంభీర స్వరంతో, అనంతరం ఒక స్త్రీ సహజమైన గొంతుతో ,చివరగా ఒక ముసలమ్మ గొంతులో ఉండే వణుకును, భక్తిని ఎంతో అద్భుతంగా మార్చి పాడారు. మైక్రోఫోన్ ముందు నిలబడి ఎలాంటి తడబాటు లేకుండా ఒక గొంతు నుంచి మరో గొంతులోకి ఆమె మారిన విధానం చూస్తే జానకమ్మను ఎందుకు లెజెండరీ సింగర్ అంటారో మనకు అర్థమవుతుంది.సినిమాల్లో చిన్నపిల్లల పాత్రలకు, క్లాసికల్ సాంగ్స్కు వాయిస్ మార్చడం మనకు తెలిసిందే. అయితే ఈ భక్తి గీతంలో ఆమె ప్రదర్శించిన 'ఫోర్ వాయిస్' మేజిక్ నిజంగా ఒక అరుదైన ప్రయోగమనే చెప్పాలి. ఈ అద్భుతమైన వీడియో జానకమ్మలోని అసాధారణ ప్రతిభకు , ఆమె స్వర పరిణితికి మరొక్కసారి మచ్చుతునకగా నిలిచింది.

### పుట్టింది రేపల్లే పల్లపట్లలో.. పెరిగింది కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో.. జానకమ్మ ప్రస్థానం ఇదే..

భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గానంతో దశాబ్దాల పాటు అలరించిన లెజెండరీ సింగర్ ఎస్. జానకి. దాదాపు ఆరు దశాబ్దాల సినీ ప్రయాణంలో 50 వేలకు పైగా పాటలు పాడారు. ఎన్నో అద్భుతమైన పాటలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించున్నారు.

సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. లెజెండరీ సింగర్ ఎస్.జానకి కన్నుమూశారు. కొన్ని రోజులుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం తుదిశ్వాస విడిచారు. గాన కోకిల, నైటింగేల్ ఆఫ్ సౌతిండియా, ప్రముఖ గాయని ఖ. జానకి అసలు పేరు శిష్టా శ్రీరామమూర్తి జానకి. 1938 ఏప్రిల్ గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఈయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చాలాకాలం పాటు ఆమె సిరిసిల్లలోనే పెరిగారు. ఆవిడ 60 ఏళ్ల సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో దాదాపు 50 వేలకు పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఆమె ఉత్తమ గాయనిగా 4 సార్లు జాతీయ పురస్కారం పొందారు. వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు అవార్డులు అందుకున్నారు. 12సార్లు నంది అవార్డులు అందుకున్నారు.

**ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాడిన పాటలు, ఎస్పీ** బాలసుబ్రహ్మణ్యంతో కలసి పాడిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. మైసూరు విశ్వవిద్యాలయం నుండి జానకమ్మ గౌరవ డాక్టరేట్ పొందారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి పురస్కారం పొందారు. దక్షిణ భారత కళాకారులకు సరియైన గుర్తింపు లభించడం లేదని 2013లో భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ పురస్కారాన్ని ఈ మహాగాయని తిరస్కరించారు.1957లో విధియిన్ విలయాట్టు అనే తమిళ సినిమాతో తన కెరీర్ ను ప్రారంభించిన జానకి సెప్టెంబరు 2016 న తాను పాడటం ఆపేస్తున్నట్లు ప్రకటించారు. 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె తాలుకా పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జానకి జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఆయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచి జానకి సంగీతం పట్ల ఎంతో మక్కువ చూపేవారు. తన మూడవ ఏట నుంచే అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. ఉద్దండులైన సంగీత విద్వాంసుల దగ్గర శిష్యరికం చేశారు. బాల్యంలోనే సినీ సంగీతం పట్ల ఆకర్షితులయ్యారు. లతా మంగేష్కర్, పి.సుశీల, జిక్కి, పి.లీల పాడిన పాటలు తన కార్యక్రమాల్లో పాడుతూ ఉండేవారు. నాదస్వర విద్వాన్ పైడిస్వామి దగ్గర సంగీతం నేర్చుకున్న జానకి తన 19వ ఏట, తన మామయ్య సలహా మేరకు, చెన్నైలోని అఙ స్టూడియోలో పాడటం ప్రారంభిం చారు.తొలినాళ్లలో ఏవీయం స్టూడియో గాయనిగా ఉండి, 1957లో టి.చలపతిరావు సంగీత దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం విధియిన్ విలాయత్తులో తన గాత్రాన్ని అందించడంలో, జానకమ్మ సినీ ప్రస్థానం మొదలయ్యింది. ఎమ్మెల్యే చిత్రం ద్వారా తెలుగువాళ్లకు దగ్గరయ్యారు. ఈ చిత్రంలో పాటలు ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. భానుమతి, లీల తర్వాత మూడో మహిళా సంగీత దర్శకురాలిగా పేరు తెచ్చుకున్నారు.పాటల్లో మిమిక్రి మిక్స్ చేసి సంగీతప్రపంచాన్ని మెప్పించారు. పదహారేళ్ళ వయసు చిత్రంలోని కట్టుకథలు చెప్పి నేను కవ్విస్తే పాటలో పండు ముసలావిడ గొంతు, గోవుల్లు తెల్లన గోపయ్య నల్లన పాటలో చిన్న పిల్లాడి గొంతు, పెద్ద వాళ్ళ స్వరంతో పాటు చిన్నారి పొన్నారి కిట్టయ్య పాటలో పిల్లాడి గొంతుతో పాటలు పాడారు. శ్రీవారి శోభనం చిత్రంలోని అలకపానుపు ఎక్కనేల చిలిపి గోరింక పాటలో హీరోయిన్, బామ్మ గొంతులతో పాట పాడడం ఆమె గాన వైవిధ్యానికి ఉదాహరణలు. మేఘమా దేహమా పాటలో ఆమె గొంతు పలికిన ఆర్ద్రత, ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది అంటూ సాగే పాటలో ఆమె స్వరం పలికిన ప్రేమ తత్వం, వెన్నెల్లో గోదావరి అందం పాటలో ఆమె గొంతులో పలికించిన ఆవేదన, తొలిసారి మిమ్మల్ని చూసిందీ అంటూ సాగే పాటలో ఆమె స్వరంలో ప్రతిఫలించిన అల్లరి ఆమె భావ వైవిధ్యానికి తార్కాణాలు. అలనాటి జమున నుంచి నిన్నమొన్నటి హీరోయిన్ల వరకూ ఐదు తరాల హీరోయిన్లకి ఆలంబన అయింది. వయసు మీదపడినా ఆ ప్రభావం గొంతుమీద పడనివ్వకపోవడం ఆమె గానశైలి. మధురమైన సంగీతం, తిరుగులేని స్వరసంపదతో జానకి కెరీర్ ఎదురులేకుండా సాగింది.హిందీ, సింహళం, బెంగాలి, ఒరియా, ఇంగ్లీషు, సంస్కృతం, తుళు, సౌరాష్ట్ర, జపనీస్, జర్మన్ భాషలు తెలిసిన జానకి. ఘంటసాల, డాక్టర్ రాజ్కుమార్, వాణి జయరాం, కె.జె. జేసుదాస్, ఎల్.ఆర్. ఈశ్వరి, పి. జయ చంద్రన్, పి.లీలా, కె.ఎస్. చిత్ర, సుజాత, జెన్సీ, పి.బి. శ్రీనివాస్, ఇళయరాజా, ఎస్.బి. బాలసుబ్రహ్మణ్యం వంటి పలువురు ప్రముఖ గాయకులతో పనిచేసింది. వి.రామ్ప్రసాద్ను వివాహమాడిన జానకి చెన్నైలో స్థిరపడ్డారు. రామ్ప్రసాద్ 1990లలో మరణించారు. ఆవిడకు మురళీకృష్ణ అనే ఏకైక కుమారుడు ఉన్నారు. ఈయన భరతనాట్యంలో ప్రవీణుడు. తెలుగు, మలయాళ సినిమాల్లో నటించాడు. తెలుగులో వినాయకుడు, మల్లెపువ్వు అనే చిత్రాల్లో నటించారు. మురళీకృష్ణ, ఈ ఏడాది జనవరి 22న మరణించారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో తన మనవడు చనిపోవడంతో జానకమ్మ తీవ్ర మానసిక ఆవేదనకు లోనయ్యారు.